

మే
2016

రూ.
25/-

# దర్శనమ్

ఆధ్యాత్మిక వార్తామాసపత్రిక







శృంగేరిలో జగద్గురు శంకరాచార్య శ్రీశ్రీశ్రీ భారతీ తీర్థ మహాస్వామి వారి 66వ జన్మదినోత్సవం సందర్భంగా గురువందనం



దర్శనమ్ ప్రత్యేక సంచికను ఆవిష్కరించిన శ్రీశ్రీశ్రీ భారతీ తీర్థ మహాస్వామి, ఆశీర్వదిస్తున్న శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ స్వామి



ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉగాది సందర్భంగా పండితులకు సత్కారాలు



# శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ పాదుకా స్తోత్రమ్



కరేధృత్వా దణ్డం కనకవసనగ్రన్థికలితాం।
ముఖే ధృత్వా పుణ్డ్రం త్రివలిలసితంభూతి మహితమ్।
గలేధృత్వా హారాన్కనకమయరుద్రాక్ష ఖచితాన్।
శివస్సాక్షాద్భూమౌ చరతి హి గురుచన్ద్ర మకుటః 1

కదాచిత్కామాక్షీ చరణకమలధ్యాన పరతా।
కదాచిద్వేదానాం శ్రవణపరతానన్యమనసా।
కదాచిద్దూరాదాగతక విబుధాలాపపరతా।
మహత్పూతం శ్రీమద్గురు పరమహంసస్య చరితమ్ 2

సమ్ప్రార్థితస్సప్రణిపాత పూర్వం శ్రితైరనన్యైర్నిజభక్తబృందైః।
శ్రీమానయం న వ్యథతే పరివ్రాడనారతారనుగ్రహ కోటిదానే 3

కేచిద్వై తమామనన్తి విబుధ: కేచిత్తపస్సేవధిం।
కేచిత్కామిత కామధేనుమపరే కేచిత్కృపాతోయధిమ్।
కాంచీ పీఠగ చన్ద్రశేఖరగురుం స్వాభీష్టతః।
కింత్వముం ప్రత్యక్షం భువిదృశ్యమాన పరమ బ్రహ్మైవజానీమహే 4

కరుణయారుణయాచ విలోకయన్నసదృశా సదృశా యతిచన్ద్రమాః।
స్వపరతాపరతారహితస్సదా తనుమతాం సుమతాంతనుతే శుభమ్॥ 5

తాపత్రయం ప్రణమతామపనీయ పుసాం సౌఖ్యం పరంనఖచన్ద్రికయాదిశన్తౌ
జ్ఞాన ప్రదాన నిపుణౌ చరణౌత్వదీయౌ సన్ధారుణౌ సకరుణౌ శరణం ప్రపద్యే॥ 6



# నారాయణ స్తుతి పంచకము

శ్లో॥ యో2న్తర్హితో హృదిగతో2పి దూరాత్మనాం త్వం
నాద్వైవ నోనయన మూలమనన్తరాద్ధః।
యర్హ్యేవ కర్ణవివరేణ గుహాగతోన:
పిత్రానువర్ణితరహా భవదుద్భవేన॥ 1

శ్లో॥ తంత్వాం విదామ భగవన్ పరమాత్మతత్త్వం
సత్త్వేన సంప్రతి రతిం రచయన్త మేషామ్।
యత్తే2నుతాపవిదితైర్ధృఢ భక్తియోగైః
ఉద్గ్రన్థయో హృది విదుర్మునయో విరాగాః 2

శ్లో॥ నాత్యన్తికం విగణయన్త్యపితే ప్రసాదం
కిమ్వన్యదర్పిత భయంభ్రువ ఉన్నయైస్తే।
యే2ఙ్గత్వదంఘ్రి శరణా భవతః కథయాః
కీర్తన్యతీర్థ యశస: కుశలారసజ్ఞాః 3

శ్లో॥ కామంభవఃస్వ వృజినైర్నిరయేషు నఃస్తాత్
చేతో22వద్యది నుతే పదయోరమేత।
వాచశ్చనస్తులసి వద్యదితే2ఙ్ఘ్రిశోభాః
పూర్యేత తేగుణ గణైర్యది కర్ణరన్ధ్రః 4

శ్లో॥ ప్రాదుశ్చకర్థ యదిదం పురుహూతరూపం
తేనేశ నిర్వృతి మవాపురలం దృశోనః ।
తస్మాదిదం భగవతే నమ ఇద్విధేమ
యో2నాత్మనాం దురుదయో భగవాన్ ప్రతీతః 5



సేకరణ : అప్పాల శ్యామప్రణీత్ శర్మ అవధాని

# దర్శనమ్

ఆధ్యాత్మిక వార్తా మాస పత్రిక

మే - 2016

సంపుటి-12 విడిప్రతి: రూ.25/- సంచిక-8

పేజీలు 68

ఎస్ఆర్ఎస్ పబ్లికేషన్స్ ప్రచురణ



స్ఫూర్తిప్రదాత
**కీ.శే. మరుమాముల రాజమౌళిశర్మ**

గౌరవ సంపాదకులు
**యాయవరం చంద్రశేఖరశర్మ**
**ఆర్.వి.వి. కృష్ణారావు**
**మరుమాముల దత్తాత్రేయశర్మ**

ప్రధాన సంపాదకులు
**మరుమాముల వెంకటరమణశర్మ**

ప్రచురణకర్త, సంపాదకులు
**మరుమాముల రుక్మిణి**

సంపాదక మండలి
**డా. పూర్ణప్రజ్ఞా భారతి**
**అష్టకాల రామ్మోహన్**
**ఆకెళ్ల విభీషణ శర్మ**
**బాచంపల్లి సంతోష్‌కుమార్‌శాస్త్రి**
**మరుమాముల రామచంద్రమూర్తి**
**ఆదరాసుపల్లి శశిధర్**
**ప్రసాదవర్మ కామఋషి**

సబ్ ఎడిటర్
**రామలక్ష్మీ సుబ్రహ్మణ్యం**

గ్రాఫిక్ డిజైనర్
**కంటె సంతోష్‌కుమార్**

ముఖచిత్రం
**సునీతావాసు**

లీగల్ అడ్వయిజర్
**గోపాలకృష్ణ కళానిధి**



ప్రచురణ కార్యాలయం
**దర్శనమ్**
ఆధ్యాత్మిక వార్తా మాసపత్రిక
ఇం.నెం. 29-105/4/1, శ్రీరామ సిద్ధాంతి భవనం
న్యూ విద్యానగర్, నేరేడ్‌మెట్, సికింద్రాబాద్-56
ఫోన్, ఫ్యాక్స్: 040-27220401, 9441015469
**e-mail: editordarshanam@gmail.com**
**d_darshanam@yahoo.co.in**


మార్కెటింగ్: పి.ఆర్. మార్కెటింగ్, 040-27612041

దర్శనం దర్శనారామ దర్శనం సమదర్శనం
దర్శనం లోక వృత్తాంతాదర్శ దర్శి న్యపేక్షితమ్ ॥
దర్శనాం తర్ముఖ స్పర్శి సద్విమర్శావమర్శనం
దర్శన ప్రతిభాస్థానం జీయాత్ సర్వ నిదర్శనమ్ ॥

- అష్టకాల నరసింహరామశర్మ

## ఈ సంచికలో ...


హనుమ వాక్పటిమ ... 7
- తోటపల్లి బాలకృష్ణ శర్మ

జగద్గురు దీప్తి ... 13
- అయాచితం నటేశ్వరశర్మ

కష్టాలను కడతేర్చే కూర్మావతారం ... 14
- యం. అహల్యాదేవి

భూషణ వికాస.. శ్రీధర్మపురి నివాస!! ... 18
- డా. సంగనభట్ల నరసయ్య

సౌందర్య లహరి ... 22
- వంగల సంపత్కుమారాచార్య

యతిశ్రేష్ఠులు ... 24
- డా. అనంత పద్మనాభరావు

శ్రీమద్దేవీభాగవతం ... 28
- డా. వద్దిపర్తి పద్మాకర్

శివలీలలు ... 30
- డా. పులిగడ్డ విజయలక్ష్మి

వ్యాసభాగవతం ... 32
- వేమూరి వేంకటేశ్వరశర్మ

గీతాసారం... మార్గదర్శకం ... 36
- డా. కె. అరవిందరావు

రామాయణం రసరమ్యం ... 39
- వనం జ్వాలా నరసింహారావు

మహాభారత సారసంగ్రహము ... 42
- కీ.శే. పుల్లెల శ్రీరామచంద్రుడు

తిరుమల చరితామృతం ... 46
- పివిఆర్‌కె ప్రసాద్

అనువుగాని చోట అధికులమనరాదు... ... 52
- డా. ఎం.వి.ఎస్ సత్యనారాయణ

ప్రతిభా రమణుడు ... 56
- డా. కుంటముక్కల లక్ష్మీనారాయణ

# సంప్రదాయమా? సంవిధానమా?

ఈ మధ్యకాలంలో హైందవ ధార్మిక భావాలను, ఆచార సంప్రదాయాలను ఆధునికత పేరిట ఇష్టారాజ్యంగా విమర్శించడం, వాటిని అంగీకరించమని ప్రకటనలు చేయడం, వీలైతే ప్రసారమాధ్యమాల సాయంతో హడావుడి చేయడం, సంప్రదాయవాదులు అభ్యంతరాలు చెబితే, వారిని ప్రగతినిరోధకులుగా ముద్రవేయడం, న్యాయస్థానాల మెట్లెక్కి హిందూ సంప్రదాయాలను మాత్రమే వివాదాస్పదం చేయడం, ఈ ఇష్టారాజ్య ప్రవర్తనకు రాజ్యాంగం ప్రసాదించిన హక్కు అనే ముసుగును వేసుకోవడం చాలా సాధారణమైన విషయాలుగా మారిపోయాయి. మనం కూడా ఆ వార్తలకు స్పందించడం మానేసి, నిర్లిప్తంగా, నిస్తేజంగా బ్రతికేయడం నేర్చుకుంటున్నాం.

ఈ దేశంలో అత్యవసర పరిస్థితి వచ్చేవరకు సామ్యవాదం, లౌకికవాదం అనే పదాలు రాజ్యాంగంలో లేవు. రాజ్యాంగ నిర్మాతలు తాము ఇస్తున్న అనేక రాయితీలకు ఈ పదాలు విరోధకాలు అని భావించినట్లున్నారు. అందుకే వీటికి రాజ్యాంగంలో స్థానం కల్పించలేదు. కానీ ఈ దేశ రాజకీయాల్ని స్వప్రయోజనాలకు వాడుకునేందుకు వందేళ్ల పార్టీ ప్రభుత్వాలు అనేకమార్లు రాజ్యాంగానికి అనేక తూట్లు పొడిచిన, అనేక మార్పులు చేసిన చరిత్ర మనకు తెలుసు. అల్పసంఖ్యాక వర్గాలవారికి, వెనుకబడిన వర్గాలవారిని, దమనానికి గురైన వర్గాల వారిని కాపాడడం అన్న పేరిట అసలైన రాజ్యాంగ స్ఫూర్తికి తిలోదకాలు ఇవ్వడమూ గమనించాం.

ప్రస్తుతం వందేళ్ల పార్టీ ప్రభుత్వం అధికారాన్ని కోల్పోయింది కాబట్టి, హిందూ భావాల పునాదులపై నిర్మితమైన పార్టీ అధికారాన్ని చేపట్టింది కాబట్టి, మళ్లీ అల్పసంఖ్యాక వర్గాల, ప్రచ్ఛన్న క్రైస్తవశక్తులను దువ్వుకుని, తమపై శుష్కించిన నమ్మకాన్ని పెంపొందింపజేసుకోవడం కోసం, దరిమిలా అధికార పీఠం చేజిక్కించుకోవడం కోసం హీనమైన మర్గాలను తొక్కుతున్నారు రాజకీయులు. హైందవంలో ప్రతి ఆచారమూ అసమానతలతో కూడినదే అని ప్రచారం చేసి, తమ కంపు భావాలతో ప్రసారసాధనాల సహకారంతో హైందవ నమ్మకాల్ని ప్రశ్నించడం నేటి ఆధునికతగా మారింది. ఇలాంటి పనులకు పనికివచ్చే మహామేతావులకు, ఆధునిక సంస్కరణవాదులకు మన దేశంలో కొదవలేదు. ఇలాంటి పనులతోనే ప్రస్తుతం వార్తల్లోకి వచ్చింది భూమాతా బ్రిగేడ్ పేరిట ఉన్న సంస్థ, దాని నిర్వాహకురాలు తృప్తీ దేశాయి. వీళ్ల ఉచ్చులోకి అమాయకులు, వాస్తవాలు గ్రహించలేనివారు తమకు తెలియకుండానే పడిపోతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్ని గమనిస్తే ఈ దేశపు అత్యున్నత న్యాయస్థానాలు సైతం ఇలాంటి వీరి మాయలో పడిపోతున్నాయేమో అనిపిస్తోంది.

తృప్తీ దేశాయి పురుషులతో సమానంగా మహిళలకు ఆలయ ప్రవేశం కల్పించాల్సిందేనంటూ శనిసింగనాపూర్ ఆలయంపై నానా రభస చేసి, చివరికి కోర్టు మెట్లు ఎక్కింది. న్యాయస్థానం కూడా సమానత్వం అన్న పదానికి ఉన్న పరిమితుల్ని గమనించకుండా ఆమె వాదాన్ని సమర్థించింది. ఫలితంగా ఈ తృప్తిగారికి సంతృప్తి గలగాలి కానీ అలా జరగలేదు. మరిన్ని ఆలయ సంప్రదాయాల్ని ప్రశ్నించాలనే కాంక్ష కలిగింది. కోర్కెలు అనంతాలు, కోర్కెలు పునరావృతాలు అనే ఆర్థికశాస్త్ర నియమం ఆమెకు తట్టింది. వెంటనే సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొల్హాపూర్ మహాలక్ష్మీ దేవాలయంలోకి చేరుకుంది. మహిళలు చీరలు కట్టుకురావాలి అనే ఆ ఆలయ సంప్రదాయాన్ని ధిక్కరిస్తూ ప్యాంటు, కోటు వేసుకుని వెళ్లింది. యథాప్రకారం ఆమెలోని రాజ్యాంగస్ఫూర్తిని, ఆధునికతా ప్రచండ తాండవాన్ని గమనించలేని సంప్రదాయవాదులు, ఆలయ అధికారులు, పోలీసులు ఆమెను అడ్డుకున్నారు. సంప్రదాయాన్ని ధిక్కరించడమే సంప్రదాయంగా గల ఆమెకి ఇక్కడి నిబంధనల ప్రకారం చీరతోనే మహిళలు లోపలికి వెళ్లాల్సి ఉంటుందని అధికారులు చెప్పడంతో ఈమెకు ధర్మాగ్రహం కలిగింది. కోపం వచ్చింది. రాజ్యాంగం ప్రసాదించిన హక్కులు మరోసారి గుర్తుకు వచ్చాయి. ప్రసారమాధ్యమాలు నమలడానికి మరో ఎండు ఎముక దొరికింది. ఆలయ మర్యాదల పేరిట హిందూ దేవాలయాల్లో హక్కుల హననం జరుగుతున్నదని లౌకికవాదులు శక్తులు హోర్లిక్సు తాగి రోడ్డున పడ్డాయి. మరో ఉద్యమానికి తెర లేచింది. తెర లేచింది అనడం కన్నా జాగ్రత్తగా తెరలేపారు అని చెప్పవచ్చు.

దేశవ్యాప్తంగా ఉన్న పలు దేవాలయాల్లో అక్కడి కట్టుబాట్లు ప్రకారం వస్త్ర నిబంధనలు అమలవుతున్నాయి. దక్షిణాదిలోని తమిళనాడు, కర్ణాటకలోని పలు దేవాలయాల్లో పురుషులు చొక్కా లేకుండా వస్తేనే అనుమతి లభిస్తుంది. కేరళలో చాలా దేవాలయాల్లో కేవలం పంచెతో మాత్రమే అనుమతిస్తారు. ఇక మహిళలకు చీరలు, చుడీదార్లతో ప్రవేశం లభిస్తోంది. తిరుమలలోని కొన్ని సేవలలో వెంకన్నను దర్శించుకోవాలంటే సంప్రదాయ వస్త్రధారణ తప్పనిసరి. అయితే ఆధునికత అనే ***(మిగతా 29వ పేజీలో)***




# పాఠక దర్శిని

## ఆసాంతం ఆసక్తికరం

శ్రీశ్రీశ్రీ శృంగేరి జగద్గురువులు భారతీతీర్థ స్వామివారి 66వ జన్మదినోత్సవా సందర్భంగా ఇచ్చిన కథనం ఆసాంతం ఎంతో ఆసక్తితో చదివించింది. శ్రీచరణుల దినచర్య, బహుభాషా పాండిత్యం, సమాజసేవ గురించిన ఎన్నో అమూల్యమైన విషయాలను తెలుసుకున్నాం. త్రికరణ శుద్ధి, ధర్మనిబద్ధత, సమాజ హితకాంక్ష, మానవజీవిత సాఫల్యతకు ఎలా చేరువ చేస్తాయో, ఎలాంటి లక్షణాలు కలవారు గురువులు కాగలరో, అలాగే గురుత్వం ఎలాంటి వారికి ప్రాప్తిస్తుందో కథనం చదివి తెలుసుకున్నాం. జగద్గురువులను ప్రత్యక్షంగా వీక్షించే భాగ్యం దక్కడం మన అదృష్టంగా భావించవచ్చు. వారి అమూల్య సూచనలను పాటించడం మన కర్తవ్యం.

**- ఎన్. సురేందర్**, కరీంనగర్

## దేశం పట్ల ప్రేమ అవసరం

ఏప్రిల్ నెలలో ఇచ్చిన సంపాదకీయం ఆలోచింపచేసేదిగా ఉంది. మన దేశం అనేక మతాలకు నిలయం. భరతమాత ఏ ఒక్క మతానికో చెందినది కాదు. భారత మాతాకీ జై అనడం దేశం పట్ల భక్తిని ప్రకటించడమే కానీ ఏదో ఒక మతానికి జై కొట్టినట్టు కాదు. ఈ విషయం గ్రహించి దేశం పట్ల ప్రేమ పెంచుకుంటే మంచిది అని మాకు అనిపించింది. హైందవులలో ఐక్యత తగ్గితే అరాచక శక్తులు విజృంభిస్తాయి. వివేకానందుడు బొమ్మల కథ బాగుంటోంది. శివలీలలు, దేవీ భాగవతం, వ్యాసభాగవతం వంటి ధారావాహికలు మమ్మల్ని అలరిస్తున్నాయి. పరమాచార్యుల పావనగాథలు మనసును రంజింపచేస్తున్నాయి.

**- తాడేపల్లి నాగవల్లి**, విజయవాడ

## సుందర ముఖచిత్రం, కథనం

**సౌ**ందర్యలహరి ముఖచిత్రంతో వెలువడిన ఏప్రిల్ నెల సంచిక సర్వాంగ సుందరంగా ఉంది. రామాయణ పూర్వగాథ చదివితే మనస్సు పులకించింది. శ్రీరామనవమి సందర్భంగా ఎప్పుడు సీతారాముల గాథకు సంబంధించిన కథనాలు చదవడమే తప్ప, ఇలా రామాయణ పూర్వగాథను చదవడం ఇదే మొదలు. రచయితకు, ప్రచురించిన మీకు అభినందనలు. ఇలాంటి ఆసక్తికర విషయాలుంటే బాగుంటుంది. రమణ మహర్షి వ్యాసం బాగుంది. పంచతంత్ర కథా మంజరి, నీతి కథ ఆకట్టుకుంటున్నాయి. దుర్ముఖి నామ సంవత్సరంలో ఏయే రాశుల వారికి ఎలా ఉంటుందో తెలియజెప్పే పంచాంగ విశేషాలు బాగున్నాయి. 'యతిశ్రేష్ఠులు' శీర్షికన పుష్పగిరి స్వామీజీ గురించి రాయడం బాగుంది.

**- చోడవరపు నాగేశ్వరరావు**, బాగ్ అంబర్‌పేట, హైదరాబాద్

### 'దర్శనమ్' చందా వివరాలు

| | |
|---|---|
| సంవత్సర చందా | రూ. 300 |
| మూడు సంవత్సరాలకు | రూ. 900 |
| ఆరు సంవత్సరాలకు | రూ. 1800 |
| జీవిత చందా(12 సం.లు) | రూ. 3600 |
| పోషకులు | రూ. 10000 |

### చందాదారులకు విజ్ఞప్తి

మీకు అందే పత్రిక రేపర్‌పై మీ చిరునామా పైన చందా ప్రారంభ, ముగింపు నెలలు ముద్రించి ఉంటాయి. గమనించండి. ఈ నెలతో ముగియనున్న తమ చందాలను వెంటనే పునరుద్ధరించుకోవలసిందిగా మనవి. **ఎడిటర్, దర్శనమ్** పేరుతో చెక్కు/డిడి/మనియార్డరు రూపేణా చందాలను పంపాల్సిందిగా విజ్ఞప్తి. మీరు ప్రత్యుత్తరాలు జరిపేటప్పుడు రేపర్‌పై ఉన్న నెంబర్‌ను తప్పనిసరిగా రాయగలరు. చిరునామాలను స్పష్టంగా పిన్‌కోడ్‌తో సహా రాయవలసిందిగా కోరుతున్నాం. చిరునామా మారితే తక్షణం తెలియజేయండి. **- ఎడిటర్**

*వాక్పటిమతోనే సమస్త ప్రపంచం సమ్మోహితమవుతుంది. ఎప్పుడు ఎవరితో ఎలా ఎంతవరకు మాట్లాడాలో తెలుసుకుని మాట్లాడడమే సౌందర్యం. వ్యక్తిత్వంలో ప్రధానమైనది ప్రియభాషణం, వినయభాషణం. ఏదైనా కార్యాన్ని సాధించాలంటే ఈ లక్షణాలు అవశ్యం. రామనామమంతటి శక్తివంతమైనవి హనుమ వాక్కులు. బుద్ధి కుశలత, సూక్ష్మ గ్రహణం, ఆత్మ సంయమనం, ప్రకృతి పరిశీలనా శక్తి, జ్ఞాన దృష్టి, సహనశీలం, సంభాషణాచాతుర్యం రామాయణంలో పలు ఘట్టాలలో ఆంజనేయస్వామి వాక్కులలో మనకు కనిపిస్తాయి. ఈ నవ వ్యాకరణ పండితుడు వాగ్వైభవాన్ని మే 31న హనుమజ్జయంతి సందర్భంగా 'దర్శనమ్' పాఠకుల కోసం అందిస్తున్నాం.*

# హనుమ వాక్పటిమ



హనుమంతుడు సుగ్రీవుని మంత్రిగా, సచివునిగా నుండెను. అటుల హనుమంతుడు సుగ్రీవునితో ఋష్యమూక పర్వతం పైనున్నప్పుడు, దూరంగా కాషాయ వేషధారణలో నున్న శ్రీరామలక్ష్మణులను చూచిరి. కాని వారి చేతుల్లో విల్లంబులును ఉన్నాయి. ఏమిటి? అని వారుభయులును ఆశ్చర్యపడిరి. అయితేనేమి? వచ్చేవారెవరో తెలుసుకోదగ్గవాడు హనుమంతుడే యని తెలిసిన సుగ్రీవుడు తలంచి, హనుమంతుణ్ణే వారి వద్దకు పంపెను.

అటులే యని హనుమంతుడు సద్బ్రాహ్మణ వేషధారిగా వారిని చేరెను. తన ధోరణిలో నమస్కరించి, వారిని ప్రశ్నించెను. ఆ నమస్కారం ఎట్లున్నది?

శ్లో॥ సాధూనాం దర్శనం పుణ్యం సంభాషణం పాపనాశనమ్।
స్పర్శనం కోటి తీర్థంచ వందన మోక్షదాయకమ్॥

అను భావనగా దర్శించి నమస్కరించెను.

అందుకే శ్రీరామునికి హనుమంతుని తొలిచూపునందే పొడగట్టి నట్లయ్యెను. ఇది హనుమంతుని ప్రశస్త. హనుమత్ప్ర మునకు తార్కాణము. శ్రీరాముని యెదుట హనుమంతుడు మొదటి పరిచయముగా సద్విప్రుని రూపముతో కనపడి, నాలుగు మాటలు మాట్లాడగానే, అతని వేదాధ్యయన శీలత్వము, కృత్స్న వ్యాకరణా ధ్యయన సంపదత్వము, సంస్కార క్రమ సంపన్నత్వము, శాస్త్రబద్ధ వాగుచ్చారణ, సంప్రదా యజ్ఞత్వము వంటి సల్లక్షణములన్నియును అభివ్యక్తము లైనవట. దాంతో శ్రీరాముడు వచ్చినవాడు హనుమంతుడని గుర్తించి చిరునగవుతో హార్దిక స్వాగతం పలికెను. వేదవిదుని యెదుట మరొక వేదవేదవిదుడు తటస్థించిన, పలికినను అది వేదవాక్కుగానే అభివ్యక్తమగును కదా! హనుమంతుడును శ్రీరాముని గుర్తించి యిట్లు పలికెను.

శ్లో॥ దేహదృష్ట్యాతు దాస్యో-హం జీవన దృష్ట్యా త్వదంశకః।
వస్తు తస్తు త్వమేవాహం ఇతి నిశ్చితామతా॥

"ప్రభూ! దేహ దృష్ట్యా నేను నీ దాసుడను. జీవబుద్ధి దృష్ట్యా

నేను మీ అంశను, పరమార్థ దృష్ట్యా మీరు, భావన శుద్ధమై నిలిచినపుడు నీవే నేను, ఒకటే. అనగా అభిన్నులము" అని ఇదే అతని వాగ్వైదుష్యం. వాచిక దాస్యంగా గ్రహింపు. నిజమే హనుమంతుడు రుద్రుడుగా, విష్ణువు శ్రీరామునిగా (అగ్నిస్వరూపులుగా) నున్నారని ఉపమానముగా వర్తించునట్లున్నారు, వారిరువురు అటులా భగవతత్త్వ రహస్య గుణ ప్రభావి హనుమంతుడు.

అటులా వేదవిదుడగు హనుమంతుని నుండి వెలువడిన వాగుచ్చారణ, సంభాషణా చతురత వేదవాక్కుగా -

**శ్లో॥ నా నృగ్వేద వినీతస్య నా యజుర్వేద ధారిణః।**
**నా సామవేద విదుషశ్శక్యమేవం ప్రభాషితమ్॥**

ఇట్లీ మూడు వేదాలలో నారితేరిన వాడు హనుమంతుడు. అదియేగాక, ఋగ్వేదం బాగా చదివినవాడు క్రమం తప్ప కుండా మాట్లాడుతాడు. అనగా ఎలా మొదలు పెట్టి, మధ్యలో మరో సంభాషణలోకి వెళ్ళ కుండా, ఒకవేళ పోయినా, అసలు సంభాషణకు వచ్చి ముగిస్తాడు. 'ఋక్' అనగా క్రమమే.



ఇక యజుర్వేదంతో వాక్పుష్ట తగా ఇతరులకు సూటిగా అర్థమయ్యేలా, హాయిగా, తేలికగా, అన్వయక్లిష్టత లేకుండా నెవరికైనను చెప్పకలిగే శక్తి వస్తుంది.

సామవాదంతో మధురస్వరం, శబ్దోచ్చారణలో మెలకువగా, స్వర విశిష్టత కలిగించేది. అనగా ప్రసాదిస్తుంది.

అదియును గురుముఖతః అభ్యసించినట్లున్నవిగా త్రైవేదాధ్యయనుడితడని తెలుస్తుంది. మాటలాడునపుడు కంఠము ఉదాత్తానుదాత్త స్వరాలతో కూడినట్లుండినదట తై.ఉప.(శిక్షావల్లి)

హనుమంతుడప్పుడు శ్రీరాముని దృష్టిలో కల్యాణి రూపిణియై భాసించెను. ఇతని వాక్కునందు అపశబ్ద దోష గంధమేమియూ లేదు. కావున ఇతని వాక్కు కల్యాణి. ఇతని ముఖమున (వాక్కు) నందు వలె ఎట్టి వికారము పొడసూపదు. అందుకే నాతడు శ్రీరామునిచే "ఆలింగన భాగ్యము" అందుకున్న అదృష్టశాలి అయ్యెను. అందుకు హనుమంతుడు అర్హత కల సహజత్వమున్నవాడు. అతని పలుకులలో వేదము వెలువడినట్లుండ, శత్రువుకూడా మిత్రుడౌతాడు. హింసించ దలచిన వాడైన నితని హింసించడు, అట్టి హనుమ వీనిలో ఇట్లు కీర్తింపబడ్డాడు.

**శ్లో॥ రామ లక్ష్మణ సీతాశ్చ హనుమాన్ కపిః।**
**పంచైతాన్ స్మరతో నిత్యం మహాబాధ ప్రముచ్యతే ॥**

హనుమంతుని నోటి యందు హనువులలొకటి వాక్కునకు పూర్వరూపము. మరియొకటి ఉత్తర రూపముగా.

"అధరా హనుః పూర్వరూపం। ఉత్తరా హనురుత్తర రూపమ్। వాక్సంధిః। జిహ్వాసంధానమ్॥

ఇట్లు ఈ రెండింటి యొక్క వాక్కు జిహ్వాసంధాన కర్త్రి, హనుమంతుడు. ఇది వాగావిర్భావమును తెలియజేయు మహాసంహిత. వాక్కు వైఖరీ రూపముగా నభివ్యక్తమగుటకు హనువుల మధ్యనున్న జిహ్వా సంధానమావశ్యకము. సుస్పష్టముగా శ్రావ్యముగా వాక్కు వెలువడుటకు ప్రశస్త ములైన హనువులావశ్య కములు. ఈ హనువుల సౌష్ఠవ, దార్ఢ్యాదుల మీదనే వాక్కు యొక్క సౌష్ఠవౌదార్య విశేషము లాధారపడి యుండును. అనగా హనుమంతుని వాక్చాతు ర్యం అగుపడెను. కారణం అట్టి హనువుల ప్రశస్థుడు హను మంతుడు. శృతి సంప్రదాయ మైన హనుమంతుని హను మత్త్వము, ఆ మహాత్ముని యొక్క వాక్కునందలి సౌష్ఠవాదార్యాది విశేషములను గుర్తింప జేయుచుండును. చెప్పబడునదే చెప్పబడును. హనుమంతుని చేత చెప్పబడెను. అందులోనవి అతి వేగం లేకుండా, నిదానమును లేకుండా, అతి స్పష్టముగా మనోహరముగా నుండునని అర్థం.

## హనుమ ఆచార్యత్వం

జీవుని తరింపజేయగల ఆచార్యుడు లభించుటచే పరమాత్మ సంతోషించును. శ్రీమంతుడై విరాజిల్లును వెనుక (పూర్వం) హనుమను శ్రీరాముడు "వాక్యకుశలః" అని పేర్కొనెను. హనుమ రామలక్ష్మణులను "వాక్యజ్ఞులు" వాక్యజ్ఞౌ అనెను. అనగా మాటాడుటలో నేర్పుగల వాడు హనుమ అయితే, మాటల లోని అర్థము నెరుంగ గలిగిన వారు రామ, లక్ష్మణులు, అని.

హనుమ చతుర్వేద పారం గతుడు, గనుక అతడు మాటలాడునపుడు ముఖమునందు వికారమేమియు అగపడదు. ధ్వని మధ్యమ స్వరములో నుండును.

భగవద్వాహకములగు శబ్దములే భగవానునకు ధ్వజముగా నిర్దేశింపబడినది.

ఈ లోకములో హనుమ యొక్క ఉత్పత్తి ప్రకారమును పరిశీలించిన శబ్దమునకు హనుమతో గల సామ్యము మనకు గోచరించును. "శబ్దము ఆ లోకములో గరుత్మంతుడుగా, ఈ లోకములో హనుమంతుడుగా రూపుదాల్చినది. అందుకే ద్రావిడ సంప్రదాయమున గరుత్మంతుని "పెరియడి తిరువడి" అనియు, "శిరియ తిరువడి" యనియు వ్యవహరింతురు. 'అడి' యనగా పాదము. "తిరువడి" యనగా శ్రీపాదము. అట్లు భగవంతుని పాద స్థానమున నుండువాడు గరుత్మంతుడు, మరియు హనుమంతుడు. పాదము నడచుటకు సాధనము. శబ్దము కూడ ఇతరులకందించు సాధనము. అట్లు పాదస్థానీయమైన భగవంతుని మనకందించు శబ్దమే హనుమ, కనుక రామునకు హనుమ వాహనుడు. ఆ వాహన రూపుడైన (పాదస్థానీయుడైన) హనుమంతునితో గల సామ్యము గోచరించును. గరుత్మంతుడను విష్ణువునకు వాహనుడగుటతో హనుమ వాయువు వలన పుట్టిన వాడు. శబ్దము వాయువు వలననే జన్మించినది. ఆ అంజనీదేవి యందు శబ్దరూపుడగు హనుమ జన్మించెను.



మనలో నొక శబ్దము (ధ్వని) ఆవిష్కరించవలెననుటలో శరీరములో నుండు వాయువులో కదలిక మొదలగును. ఆ వాయువుచే అభిహతమై మూలాధారస్థానము నుండి శబ్దము వెడలి నాభిని, హృదయమును, కంఠము చేరి, దాని నుండి తిన్నగా శిరస్థానము (మూర్ధము) చేరును.

అటులే హనుమయు పుట్టుటతో పైకి (సూర్య మండలమువైపు) వెళ్ళెను. ఆ సూర్యుడ్నే గురువుగా పొంది సకల శాస్త్రములు నేర్చి వాటిని అభ్యసించెను. అనగా హనుమ శబ్దమే గనుక, శబ్దము శిరస్సు (పైకి) వైపు వెళ్ళును. అతడట్లు వెళ్ళెను. ఆ పై నుండి క్రిందపడినపుడు దౌడలు సొట్ట పోవుటచే హనుమంతుడను పేరుతో వ్యవహరింపబడెను. "హనువు"అనగా దౌడ. కావున శబ్దము హనుమ.

శబ్దము కూడ శిరస్థానము నుండి క్రిందకు చేరి వచ్చి కంఠమునుండి నోటిలో దౌడల కదలికచే వినపడునట్లు ధ్వనిగా వర్ణరూపమున వెలుపలికి వచ్చును.

శబ్దమే భగవానుని సందేశమును జీవులకందించును. హనుమ శబ్దమునకు సరిపడును. కనుక రామదూతగా, వాయు సూనుడుగా హనుమ శబ్దస్వరూపుడుగా రాముని సందేశమును సీత కందించెను. అట్లు హనుమ భగవద్దూతగా భగవద్వాహనుడుగా, భగవత్పర తంత్రమై యుండెడి శబ్దమే హనుమగా కనుపట్టును. శబ్ద స్వరూపమును నెరిగిన వారిలో శ్రేష్ఠుడతడు. మరియు వాంఙ్మియమము కలవాడతడు.

"అజాడ్యం వాక్పటుత్వం చ హనుమత్స్మరాణద్భవేత్।" అని కీర్తింపబడెను. మరియు -

"వాగధీశో నవ వ్యాకృతి పండితః" అని కొనియాడబడెను.

రుద్రతేజస్వరూపుడైన హనుమంతుడు సకల దేవతాత్ముకుడు.

"ఆంజనేయః పూజ తశ్చేత్ పూజితా సర్వదేవతా" - ఆంజనేయుని పూజిస్తే సర్వదేవతలను పూజించినట్లే.

**శ్లో॥ యంనత్తగేహే హనుమంతం, భక్త్యా న్నిత్యం ప్రపూజయేత్।**
**తద్గృహే తత్ప్రభావేన, నిత్యం లక్ష్మీః అచంచలా॥**

(సుదర్శన సంహితా)

త్రిమూర్తి రూపమైన ఓంకారం (ప్రణవ స్వరూపం) హనుమంతుని వాలమని గ్రహించాలి.

**శ్లో॥ నూనం వ్యాకరణం కృత్స్నం, అనేన బహుధాశ్రుతం।**
**బహు వ్యాహరతే నేన, నదకించిదపి శబ్దతమ్ ॥**

(సుందరాకాండ 3స.29)

"ఋగ్వేద, యజుర్వేద, సామవేదం"- ఈ మూడింటిలోను ఆరితేరిన పండితుడు కాకపోతే ఇంత చక్కగా మాట్లాడలేడు. అట్టి వ్యాకరణం సంపూర్ణంగా నేర్చినవాడే హనుమం తుడు. అందుకే అతనిలో వాక్ధారా స్వచ్ఛముగా ఆదరణీయంగా నుంటుంది.

హనుమంతుడెంత సేపు మాట్లాడినను ఆయన వాక్కులో నతడు నిగమ, నిరుక్త, వ్యాకరణాది సంప్రదాయముల ననుసరించి శబ్ద బ్రహ్మ స్వరూపము అవగతము చేసుకొన్నాడనునది స్పష్టము.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Darshanam+May+2016**

* * *